www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం | తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -194 బుధవారం 25 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

సిఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు

కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసులుబాటు

ఇంటింటికి వెళ్ళి కండువాలు కప్పి చేర్చుకోలేదా

ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా

పార్టీ సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా .. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు..మిగతాది 2లో...

## 'మూసీ' నిర్వాసితులకు 'డబుల్' ఇళ్లు!



**మూసీ రివర్‌ఫ్రంట్‌పై సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

చెరువులు, నాలాల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో నివసిస్తున్న అర్హులైన పేదలకూ కేటాయింపు

జల వనరుల పరిరక్షణ చర్యల్లో పేదలు రోడ్డున పడొద్దు

వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపాలి

ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణకు గురవకుండా గట్టి పర్యవేక్షణ

సీసీ కెమెరాలతో నిఘా పెట్టాలని ఆదేశం

శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రోరైల్ విస్తరణ



**హైదరాబాద్, ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:**
మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా అక్కడ ఆక్రమణలు తొలగించాలని నిర్ణయించిన క్రమంలో నిర్వాసిత కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు మూసీ పరీవాహక ప్రాంతంలో పదివేల కుటుంబాలున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సంఖ్య మరింతగా ఉంటుందని.. సుమారు 16 వేల కుటుంబాలుండొచ్చని అంచనా వేస్తున్నారు. వీళ్లందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలన్న సీఎం ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అధికారుల బృందం బుధవారం నుంచి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. తొలి విడతలో రివర్ బెడ్‌లోని 1600 ఇళ్లను తొలగించే ప్రక్రియ వెంటనే మొదలవుతుందని చెప్పారు. తర్వాత బఫర్ జోన్‌లోని నిర్మాణాలను తొలగిస్తామన్నారు. కాగా మూసీ పరీవాహక ప్రాంతంలో నివసించే పేదల ఇళ్లతో పాటు చెరువులు, నాలాల వద్ద ఉంటున్న పేద కుటుంబాల వివరాలను కూడా సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలందరికీ భరోసా కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. ఒక్క పేద కుటుంబం కూడా రోడ్డున పడకూడదని, అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశించారు.
మిగతాది 2లో...

## రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా.!



హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:
వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేయగా,రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు. ఆర్ కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ సెక్రటరీ బులిటెన్ విడుదల చేశారు. పదవీకాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయడం గమనార్హం. ఇటీవలే వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణలు తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో గతంలో 11 మంది వైసీపీ తరఫున ఎంపీలు ఉండగా.. మొత్తం ముగ్గురు రాజీనామాలు చేశారు. ముగ్గురు రాజీనామా చేయడంతో వైసీపీ రాజ్యసభ ఎంపీల సంఖ్య 8కి పడిపోయింది.

## నేడు ఎంబిబిఎస్ కన్వీనర్ కోటా

**విద్యార్థుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టు విడుదల**
**కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి**




హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:
రాష్ట్రంలో ఎంబిబిఎస్ కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును బుధవారం(సెప్టెంబర్ 25) ఉదయం విడుదల చేస్తామని కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. గురువారం తుది మెరిట్ లిస్టును విడుదల చేస్తామని, అదే రోజు వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.
కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, వెబ్ ఆప్షన్ల నమోదుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గత సంవత్సరానికి సంబంధించిన కాలేజీ వారిగా సీట్ల కేటాయింపు వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని పరిశీలించి వెబ్ ఆప్షన్ల కోసం ముందే కాలేజీల జాబితాను సిద్ధం చేసుకుంటే, ఆప్షన్ల నమోదు ప్రక్రియ సులభం అవుతుందని వివరించారు.

## పవన్ కల్యాణ్‌కు అండగా నిలబడాలి

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

సెక్యులరిజం వన్ వే కాదన్న పవన్ కల్యాణ్

సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

జనసేనానికి అందరూ అండగా నిలబడాలన్న కేంద్ర సహాయమంత్రి



హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ మద్దతుగా నిలిచారు. ఆయన నోటి నుంచి పవర్‌ఫుల్ వ్యాఖ్యలు వచ్చాయన్నారు. సెక్యులరిజం అంటే వన్ వే మాత్రమే కాదన్న జనసేనాని వ్యాఖ్యలను ఆయన ఆయన సమర్థించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణాలైనా ఇస్తానని, సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై బండి సంజయ్ ఎక్స్ వేదికగా స్పందించారు.పవన్ కల్యాణ్‌కు అందరూ అండగా నిలబడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. చివరలో "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అంటూ బండి సంజయ్ రాసుకొచ్చారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు కసరత్తు




**దరఖాస్తు తుది గడువు నవంబర్ 6**
**మార్చిలో ముగియనున్న ముగ్గురు ఎంఎల్‌సిలు జీవన్‌రెడ్డి, రఘోత్తంరెడ్డి, నర్సిరెడ్డి పదవీకాలం**

హైదరాబాద్ : రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చి 29వ తేదీన ఖాళీ కానున్న మూడు ఎంఎల్‌సి స్థానాల భర్తీ కోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిల పదవీ కాలం 2025 మార్చి 29తో పూర్తి కానుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే రాష్ట్ర ఎన్నికల సంఘం మొదలు పెట్టింది. నవంబర్ 1న కటాఫ్ (క్వాలిఫైయింగ్) డేట్‌గా పెట్టుకుని ఓటర్ల జాబితాను రూపొందించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు.
ఈ మేరకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల ఎంఎల్‌సి ఓటర్ల జాబితా తయారీకి సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సిఇఒ తెలిపారు. ప్రస్తుతం శాసనమండలిలో మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సిగా ఉన్న జీవన్‌రెడ్డి (కాంగ్రెస్), ఉపాధ్యాయ ఎంఎల్‌సిలుగా ఉన్న కూర రఘోత్తం రెడ్డి, (మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ -కరీంనగర్), అలుగుబెల్లి నర్సిరెడ్డి (వరంగల్ -ఖమ్మం-నల్లగొండ) పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 29న ముగియనున్నది. ఈ తేదీ నాటికి వీరి స్థానాల్లో కొత్త ఎంఎల్‌సిలను ఎన్నుకునే ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది.




## రైతు రుణామాఫీపై బిజెపి పోరు

30న ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష




## ట్రిపుల్ ఆర్‌పై కాంగ్రెస్ మాట తప్పింది

చౌటుప్పల్ జంక్షన్ రింగు విస్తీర్ణాన్ని పెంచొద్దు

గతంలో కోమటిరెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

హరీశ్‌రావును కలిసిన ట్రిపుల్ ఆర్ బాధితులు

2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనాలి

**ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్ష**
**న్యూయార్క్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశం**
**అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి పయనమైన మోదీ**



న్యూయార్క్ ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సంఘర్షణపై, సాధారణ ప్రజల మరణాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ సాధ్యమైనంత త్వరగా యుద్ధం ముగిసిపోవాలని, శాంతియుత పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో స్థానిక కాలమానం ప్రకారం సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోదీ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక అంశాలపై మూడు గంటలకుపైగా చర్చించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రధానంగా ఉక్రెయిన్‌లో సంక్షోభానికి త్వరగా తెరపడేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చక్కటి పరిష్కార మార్గం కోసం అంకితభావంతో ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

ఉక్రెయిన్ విజ్ఞప్తితోనే మోదీ-జెలెన్‌స్కీ మధ్య ఈ సమావేశం జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. జెలెన్‌స్కీతో భేటీ అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడమే లక్ష్యంగా గత నెలలో జరిగిన పర్యటనలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని వివరించారు.

ఉక్రెయిన్‌లో సంక్షోభానికి తెరపడి, శాంతి, స్థిరత్వం నెలకొనాలని కోరుకుంటున్నామని, అందుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. సమస్యలకు యుద్ధం పరిష్కారం కాదని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. శాంతి కోసం దౌత్య మార్గాల్లో ప్రయత్నించాలన్నారు. ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి చర్చలు జరగాలని సూచించారు. తమ దేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్మేనియా ప్రధానితో భేటీ
ప్రధాని నరేంద్ర మోదీ న్యూయార్క్‌లో ఆర్మేని యా ప్రధానమంత్రి నికోల్ పాషిన్యాన్‌తో భేటీ అయ్యారు. భారత్- ఆర్మేనియా మధ్య సంబంధాలపై చర్చించారు. నికోల్‌తో అద్భుతమైన చర్చ జరిగిందని మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. అలాగే వియత్నాం అధ్యక్షుడు టో లామ్‌ను సైతం మోదీ కలుసుకున్నారు. ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు.

సిక్కులతో మోదీ సమావేశం
ప్రధాని మోదీ న్యూయార్క్‌లో పలువురు సిక్కు పెద్దలతో సమావేశమయ్యారు. భారత్ లో సిక్కు సామాజిక వర్గం అభ్యున్నతికోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారంటూ మోదీకి సిక్కులు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన మూడు రోజుల పర్యటన
ప్రధానమంత్రి మోదీ మూడు రోజుల అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసింది. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం న్యూయార్క్ నుంచి భారత్‌కు తిరుగుపయనమయ్యారు.

పశ్చిమాసియాలో కాల్పుల విరమణ పాటించాలి: మోదీ
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతుండడం, పెద్ద సంఖ్యలో జనం మరణిస్తుండడం పట్ల ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన న్యూయార్క్‌లో పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో భేటీ అయ్యారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరపడాలని, అన్ని పక్షాలు తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని చెప్పారు. చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలని హమాస్‌కు మోదీ విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య శాంతికి చర్చలే మార్గమని పునరుద్ఘాటించారు.

# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

(మొదటి పేజి తరువాయి)
కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# ట్రిపుల్ ఆర్‌పై కాంగ్రెస్ మాట తప్పింది

**చౌటుప్పల్ జంక్షన్ రింగు విస్తీర్ణాన్ని పెంచొద్దు**
**గతంలో కోమటిరెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి**
**హరీశ్‌రావును కలిసిన ట్రిపుల్ ఆర్ బాధితులు**

హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:
రీజినల్ రింగు రోడ్డు (ట్రిపు ల్ ఆర్) భూ సేకరణలో నష్టపోతున్న రైతులు, బాధితులకు న్యాయం చేయాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు.
ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామీని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. ట్రిపుల్ ఆర్‌తో నష్టపోతున్న రైతులు మంగళవారం హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్ భరోసా ఇవ్వడంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'బాధితులకు న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాక్షాత్తూ భువనగిరి సభలో ప్రియాంకాగాంధీ హామీ ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగంలో జంక్షన్‌ను 40 కిలోమీటర్లకు బదులు 28 కిలోమీటర్లను పరిగణనలోకి తీసుకోవడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని రైతులు నష్టపోతున్నారు.గతంలో జంక్షన్ రింగును 78 ఎ కరాల్లో ప్రతిపాదించగా, ప్రస్తుతం 184 ఎకరాలకు పెంచడంతో నష్టం పెరుగుతుంది. గతంలో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రె డ్డి ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నా చేశారు.
కానీ ఇప్పు డు పోలీసు బలగాలతో నిర్బంధంగా సర్వే చేసి ఒప్పంద పత్రాల మీద సంతకాలు చేయాలని ఒత్తిడి చేయడం దుర్మార్గం. కాంగ్రెస్ మాట నిలుపుకునేంత వరకు బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. బాధితుల పక్షాన పోరాటం చేస్తాం'అని హరీశ్‌రావు చెప్పారు

# రైతు రుణామఫీపై బిజెపి పోరు

**30న ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష**

హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో.. తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 30న రైతు హామీల సాధన కోసం దీక్ష చేపట్టాలని నిర్ణయించింది. ఈ దీక్షలో బీజేపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర నెలలవుతున్నా
ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని బీజేపీ మండిపడుతోంది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకూ దాని ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేస్తోంది. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ నేతలు అంటున్నారు. రైతు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 30న ఇందిరాపార్కు దగ్గర 24 గంటల దీక్ష బీజేపీ చేపట్టనుంది. ఈ దీక్ష అక్టోబర్ 1న ముగియనుంది. ఈ మేరకు బిజిఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

# 'మూసీ' నిర్వాసితులకు 'డబుల్' ఇళ్లు!

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు అర్హులైన పేదల వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ మంగళవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మూసీ రివర్ ఫ్రంట్, మెట్రో రైలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. నగరంలోని అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలన్నారు.

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు తేల్చండి**
ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు అన్నింటినీ గుర్తించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని.. ఆక్రమణల వివరాలన్నీ సేకరించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని సూచించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలు ఉండాలని పేర్కొన్నారు.

**ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు**
శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఏర్పాటు చేయాలని, దీనిపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. పాతబస్తీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలన్నారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. దసరాలోపు మెట్రో విస్తరణపై పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలన్నారు.

**నేటి నుంచే 'మూసీ' పునరావాస ప్రక్రియ!**
మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16 వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ రివర్ బెడ్ (నదీ గర్భం), బఫర్ జోన్లలో నివాసమున్న వారికి పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగిస్తారు. మూసీ ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన నేపథ్యంలో.. పునరావాస ప్రక్రియను బుధవారం ప్రారంభించనున్నారు. 10,200 మందిని నిర్వాసితులుగా గుర్తించారు. బుధవారం నుంచి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు.. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎక్కడెక్కడ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించారో వివరించనున్నారు. తొలుత రివర్ బెడ్‌లోని 1,600 ఇళ్లను తొలగిస్తారు. వారిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తారు. ఇక మూసీ బఫర్‌జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే సదరు నిర్మాణ ఖర్చుతోపాటు పట్టా ఉన్న భూమి విలువను పరిహారంగా చెల్లిస్తారు. డబుల్ బెడ్రూమ్ ఇంటిని కూడా కేటాయిస్తారు.

# గాంధీభవన్ కొత్త సాంప్రదాయం

- ప్రతి బుధ,శుక్రవారాల్లో కాంగ్రెస్ కార్యాలయానికి మంత్రులు
- మూడు గంటలపాటు ప్రజలతో ముఖాముఖి
- మంత్రి దామోదర రాజనరసింహతో నేడు మొదలు
- షెడ్యూల్ ఖరారు చేసిన పిసిసి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు అమల్లోకి తీసుకొచ్చిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:
రాష్ట్రంలో కాంగ్రెస్ సరికొత్త సంప్రదాయానికి నాంది పలుకుతోంది. నేటి నుంచి గాంధీభవన్‌లో 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమం అమల్లోకి రానుంది. వారంలో రెండు రోజులు బుధ, శుక్రవారాల్లో మూడు గంటల పాటు గాంధీభవన్‌లో మంత్రులు అందుబాటులో ఉండేటట్లు పిసిసి కార్యాచరణ సిద్ధం చేసింది. కొత్తగా నియమితులైన పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ప్రభుత్వానికి, పార్టీకి మధ్య అనుసంధానంగా వ్యవహారిస్తూ కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశలో ముందుకు వెళ్లాలని యోచిస్తున్నారు. గాంధీభవన్‌లో మంత్రులు, సిఎం, ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని కార్యకర్తలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నెల 15వ తేదీన మహేశ్‌కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పార్టీని బలోపేతం చేసేందుకు వారంలో రెండు రోజులు మంత్రులు, రెండు వారాలకు ఒక్క రోజు సిఎం రేవంత్ రెడ్డి గాంధీ భవన్‌లో ఉండేట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులతో కూడా చర్చించిన తర్వాత ఈ సరికొత్త సంప్రదాయానికి నాంది పలుకుతున్నట్లు పిసిసి వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పిసిసి అధ్యక్షుడు ప్రతి రోజు గాంధీభవన్‌లో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. పూర్తిస్థాయి పిసిసి అధ్యక్షుడు కావడంతో పార్టీని బలోపేతం చేయడం ఎలా? కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే దానిని ఏ విధంగా పరిష్కారం చేయాలి? తదితర అంశాలపై గాంధీ భవన్‌లో మంత్రులతో ప్రజల ముఖాముఖి కార్యక్రమం నేటి నుంచి అందుబాటులోకి వస్తుందని పిసిసి ప్రకటించింది. వారంలో ప్రతి బుధవారం, ప్రతి శుక్రవారం గాంధీభవన్‌లో ఓ మంత్రి అందుబాటులో ఉంటారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 3 గంటల పాటు మంత్రులు అందుబాటులో ఉంటారు. ఈ కార్యక్రమం నేటి నుంచి గాంధీభవన్‌లో మొదలు కానుంది. దీనివల్ల పార్టీ అధ్యక్షుడికి, మంత్రులకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ బలోపేతానికి కార్యాచరణ చేపట్టినట్టుగా కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**మంత్రుల షెడ్యూల్ ఖరారు**
దీనిపై వచ్చే స్పందనను దృష్టిలో ఉంచుకొని మార్పులు, చేర్పులు చేస్తారని పిసిసి వర్గాలు పేర్కొంటున్నాయి. ఆదివారం జరిగిన సీఎల్పీ సమావేశం తర్వాత సిఎంతో చర్చించిన పిసిసి అధ్యక్షుడు, గాంధీ భవన్‌లో మంత్రులు ప్రజలతో ముఖాముఖి షెడ్యూల్‌ను ఖరారు చేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

**మంత్రుల ముఖాముఖి షెడ్యూల్ ఇదే**
%25వ తేదీన %-% దామోదర రాజనర్సింహ
27వ తేదీన %-% శ్రీధర్ బాబు
అక్టోబర్ 04వ తేదీన %-% ఉత్తమ్ కుమార్ రెడ్డి
అక్టోబర్ 09వ తేదీన %-% పొన్నం ప్రభాకర్
అక్టోబర్ 11వ తేదీన సీతక్క
అక్టోబర్ 16-వ తేదీన %-% కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
అక్టోబర్ 18వ తేదీన కొండా సురేఖ
అక్టోబర్ 23-వ తేదీన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
అక్టోబర్ 25 -వ తేదీన జూపల్లి కృష్ణారావు
అక్టోబర్ 30వ తేదీన తుమ్మల నాగేశ్వరరావు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 25 సెప్టెంబర్ 2024

## ఇంపాక్ట్ బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డుగా ఎంపికైన నోముల సునీత



ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 24,
ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ నిపుణులు మోటివేటర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ అనే ఇంపాక్ట్ నినాదంతో హైదరాబాద్ లో గల మినర్వా గ్రాండ్ హోటల్లో రెండు రోజుల పాటు సమావేశంను నిర్వహించారు.నవభారత నిర్మాణానికి రాలెత్తి కూలీలమేము అనే నినాదంతో ఎంతో మందిని నైపుణ్యాన్ని పంచి ఇంపాక్ట్ ద్వారా ట్రైనర్స్ గా తీర్చిదిద్దడం జరుగుతుంది.ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 30 రోజులపాటు జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుంది.తర్వాత రెండు రోజులు హైదరాబాదులో ఒక స్టార్ హోటల్లో ఆఫ్ లైన్ కండక్ట్ చేస్తారు.ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో 60 మంది లో బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డును విక్టరీ టీమ్ నోముల సునీత ఎంపికయ్యారు.గంప నాగేశ్వరరావు స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్,ఇంచార్జ్ రేష్మ, మెంటర్స్ హైమావతి,బాలం వెంకటేష్,లక్ష్మీల చేతుల మీదుగా సునీతకు సర్టిఫికెట్స్ అవార్డును ప్రధానం చేశారు.ఈ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును పొందడం చాలా ఆనందంగా ఉందని,మానవజన్మ సార్ధకత వచ్చి పోవడం కాదు సమాజానికి మన వంతుగా ఏదైనా చేయాలి అనే ఆశయంతో తన వంతుగా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో పరీక్షలు ఎలా నిర్వహించాలో,జీవితంలో ఫెయిల్యూర్ సక్సెస్ ని ఏ విధంగా మేనేజ్ చేయాలనే విధానంతో ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదగడానికి జీవితంలో లక్ష్యాలను సాధించడానికి పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ఉచితంగా మోటివేట్ చేయడానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు వినతి పత్రం అందజేస్తున్న షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ దస్తా వేజు సంఘము వారి ఆధ్వర్యంలో దస్తావేజు లేఖరులకు లైసెన్స్ జారీ చేయు విషయము గురించి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,వినతి పత్రం అందజేసిన షాద్ నగర్ దస్తావేజు లేఖరులు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటయ్య, రాజు,రహమత్ , కరీం,మల్లేష్ యాదవ్, అనిల్ కుమార్ బసవరాజ్ మోహన్ శివ మార్గం రాజేష్ ఇమ్రాన్ ఆదం సతీష్ శ్రీకాంత్ రెడ్డి లోతదితరులు వినతి పత్రం అందజేసిన వారి లో ఉన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న.. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..

### బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
మంగళవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రా చలం సీతారామచంద్రస్వామి వారిని స్థానిక కాంటెస్ట్ ఎమ్మెల్యే ధర్మ జిల్లా సహ ఇంచార్జ్ రాజేష్ తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,స్వామి వారి కరుణ కటాక్షలతో తెలంగాణ లో కూడా భవిష్యత్ లో రామరాజ్యం వస్తుందని నరేంద్ర మోడీ యొక్క నేత్రుత్వంలో భారత దేశ అభివృద్ధి చెందుతు వికసిత్ భారత్ వైపు లక్ష్యంగా అడుగు వేస్తూ ఉందని సభత్వ నమోదు కార్యక్రమం లో తెలంగాణ లో రాముని కృపతో రామరాజ్యం వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.అదే విధంగా జిల్లాకు సంబంధించి యువకులు మహిళలు పెద్ద మొత్తం లో సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు.

## ఘనంగా ముఖేష్ గౌడ్ 5వ వర్ధంతి..

### భాజపా నేత జూటూరు కీర్తిరెడ్డి నివాళి..



(హైదరాబాద్): సెప్టెంబర్ 24:
మాజీ మంత్రి దివంగత ముఖేష్ గౌడ్ ఐదవ వర్ధంతి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖేష్ గౌడ్ తనయుడు విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది.సంతాప సభకు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు జూబ్లీహిల్స్ భాజపా నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖేష్ గౌడ్ కు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో జూటూరు కీర్తి రెడ్డి మాట్లాడుతూ, దివంగత ముఖేష్ గౌడ్ చేసిన సేవలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ముకేష్ గౌడ్ తనయుడు విక్రం గౌడ్ తో పాటు పలువురు నేతలు హాజరయ్యారు.

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ను కల్తీ నెయ్యితో అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

### బ్లాక్ ఆఫీస్ యోగ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల డిమాండ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బ్లాక్ ఆఫీస్ యోగ సెంటర్రామచంద్రయ్య ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన..హైందవ హిందువుల ధర్మానికి ప్రతీక కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలోగత పాలకులు లడ్డూలలో కల్తీ నెయ్యి (పంది కొవ్వు పదార్థాన్ని చేప నూనెను) వాడిన అధికారులను బోర్డు చైర్మన్ తో పాటు సభ్యులను సమగ్ర విచారణ చేసి దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి.. రాబోవు కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ గా అలాగే సభ్యులుగా హైందవ ధర్మానికి కట్టుబడి నికాసుగా పనిచేసే వారిని నియమిస్తే మున్ముందు ఇలాంటి చర్యలకు పాల్పడే వీలు ఉండదు కాబట్టి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు మల్చలం మురళి ప్రదీప్,రఘునందన్ రెడ్డి,మల్లేష్ గౌడ్,శివ, అశోక్,మీడిగా వీరేష్,చందు డాక్టర్ రాజ్ కుమార్,శుక్లవర్ధన్ రెడ్డి గంధం సురేందర్, మెకానిక్ యాదగిరి, రమేష్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో మొదలగున వారు పాల్గొని ముక్త కంఠంతో ఖండించడం జరిగింది.

## భూ సమస్యలపై ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్..

**గతంలో ప్రభుత్వ భూమిగా నిర్ధారించి పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు..**

**కొంతకాలంగా అధికారులు ప్రైవేట్ భూమిగా చిత్రీకరించారు.**

**ప్రభుత్వ భూమి ప్రైవేటుపరంగా ఎలా చేశారో దానిపై వివరణ జరపాలి..**



ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 24,
సుల్తాన్ పల్లి భూ సమస్యలపై ఎమ్మార్వో కి సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ వినతి పత్రం అందజేశారు. సర్వేనెంబర్ 129,142 గతంలో ప్రభుత్వ భూమిగా నిర్ధారించి పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అధికారులు కొంతకాలంగా ప్రవేటు భూమిగా చిత్రీకరించారు.దీనిపై ఏ విధంగా ఒక ప్రభుత్వ భూమి 25 ఎకరాల 10 గుంటలు విస్తీర్ణాన్ని ప్రైవేటుపరంగా చేశారన్న దానిపై వివరణ కోరడం జరిగింది.ప్రస్తుతము చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఈ విషయంపై సుమోటగా తీసుకొని అమ్మిన వారిపై కొన్న వారిపై కేసు చేయడం జరిగింది.ప్రభుత్వ భూమిగా డిక్లేర్ చేస్తూ సుల్తాన్ పల్లి గ్రామ పేద ప్రజలకు న్యాయం చేస్తారని యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది కి ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించిన వైద్యాధికారి డాక్టర్ దివ్య వారి బృందం..




ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 24,
స్వచ్ఛత హీ సేవ 2024 లో భగముగ సఫాయిమిత్ర సురక్షిత్ శివిర్, శంషాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది కి ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ దివ్య తెలిపారు.డాక్టర్ దివ్య మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.
ఈ సందర్భంగా వారికీ సబ్బులు,నూనె,బెల్లం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దివ్య వారి బృందం, శానిటరీ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మయ్య,అనిల్ కుమార్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.




## బూత్ నెంబర్ 132 లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..


### పాల్గొన్న చింతల..





ప్రజావినికిడి,(ఖైరతాబాద్):
ఖైరతాబాద్ సెప్టెంబర్ 24,బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ అసెంబ్లీ,జూబ్లీహిల్స్ డివిజన్,బూత్ నెంబర్ 132 లో సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి పాల్గొని స్వయంగా ప్రజల ఫోన్ నుండి 8800002024 కి మిస్డ్ కాల్ ఇచ్చి బిజెపిలో చేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బిజెపి కన్వీనర్ గడ్డం వెంకటస్వామి,బిజెపి నేతలు కొత్త నీరజ, దండుగుల శ్రీనివాస్, శ్రీనివాస్ చారి,కుబేర్, అరవింద్,అనిల్, బాలరాజు,గిరి,లలిత తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ మహల్ హోటల్ లో పప్పు కర్రీలో జెర్రి.. కంగుతిన్న కస్టమర్..



ప్రజావినికిడి, (హైదరాబాద్): సెప్టెంబర్ 24,
హైదరాబాద్ నగరంలో కొన్ని హోటళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలో అబిడ్స్ లోని తాజ్ మహల్ హోటల్ లో భోజనం చేసేందుకు వచ్చిన కస్టమర్ కు వింత అనుభవం ఎదురైంది. సదరు కస్టమర్ పప్పు కర్రీ ఆర్డర్ చేయగా అందులో జెర్రి ప్రత్యక్ష్యమైంది.దీంతో కంగుతిన్న కస్టమర్.. హోటల్ యాజమాన్యాన్ని నిలదీశాడు.అయితే నిర్వాహకుల నుంచి నిర్లక్ష్యంగా సమాధానం రావడంతో జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు.దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# అమృత్ టెండర్లతో రేవంత్‌కు సంబంధం లేదు

**బాంబు పేల్చిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి**

**సుజన్ రెడ్డి నా సొంత అల్లుడు అని వెల్లడి**

హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: అమృత్ టెండర్లలో సిఎం రేవంత్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని సుజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత బావమర్ది కాదని, తన చిన్నల్లుడని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అమృత్ టెండర్లపై కేటీఆర్ అనవసర వివాదం సృష్టిస్తున్నారని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మనోహర్ రెడ్డి కుమారుడు సుజన్ రెడ్డి అని అన్నారు. మనోహర్ రెడ్డి తన వియ్యంకుడని చెప్పారు. సుజన్ రెడ్డికి రాజకీయాలకు లింక్ లేదన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్‌లో ఎంతో మంది లబ్ది పొందారని చెప్పారు. బిజినెస్ వేరు.. రాజకీయం వేరని అన్నారు. అమృత్ టెండర్లలో రేవంత్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఎవరో తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని వాపోయారు. అన్ని విషయాలను కేటీఆర్‌తో కలిసి చర్చిస్తానని వివరించారు. సుజన్ రెడ్డి తండ్రి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆన్ లైన్ టెండర్ల ద్వారా తన కుమారుడు నిబంధనల ప్రకారమే కాంట్రాక్టు దక్కించుకున్నారని తెలిపారు. అవసరమైతే మీడియా ముందు వివరాలు వెల్లడించేందుకు సుజన్ రెడ్డి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు.

# కొనసాగిన కాళేశ్వరం విచారణ

**ఐదుగురు ఇంజనీర్లు హాజరు**



హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:: కాళేశ్వరం కమిషన్ ఇవాళ నిర్వహించిన ఓపెన్ కోర్టు విచారణలో అనేక విషయాలు వెల్లడయ్యాయి. మంగళవారం జరిగిన విచారణకు ఐదుగురు ఇంజినీర్లు హాజరయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ తిరుపతి రావు ఉన్నతాధికారులకు తెలియకుండానే ఏజెన్సీలకు రూ.1600 కోట్లకు బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చారని విచారణకు హాజరైన ఇంజినీర్లు తెలిపారు. డిజైన్లు, డ్రాయింగ్‌లు ఎవరు తయారు చేశారని పీసీ ఘోష్ ప్రశ్నించగా.. వ్యాప్కోస్ సంస్థ తయారు చేసిందన్నారు. వాటిని సీడీఓ సీఈ అనుమతితో అమలు చేసినట్లు వివరించారు. ఈఎన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశం మినిట్స్ అనుసరించకుండానే వీటిని విడుదల చేసినట్లు వారు వివరించారు. అయితే బ్యారేజీల డ్యామేజ్?కు అనుకున్నదానికంటే ఎక్కువ వరద రావడం వల్లే సీసీ బ్లాక్ దెబ్బతిన్నట్లు వివరించారు. 2022 జులైలో వచ్చిన భారీ వరదల వల్ల సీసీ బ్లాక్?లు పాడైనట్లు తెలిపారు. ఈ డ్యామేజీ జరిగిన వెంటనే ఏజెన్సీలకు లేఖలు రాశామని కమిషన్?కు వివరించారు. నిర్మాణానికి ముందు సైట్లలో ఎన్ఐటీ వరంగల్ ఆధ్వర్యంలో పరీక్షలు జరిగినట్లు ఇంజినీర్లు వివరించారు.

## ప్రజావాణిలో మొత్తం 360 దరఖాస్తులు రాక

హైదరాబాద్: ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 360 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 138, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 36, ఎస్సీ సంక్షేమ శాఖ కు సంబంధించి 26, మున్సిపల్ శాఖకు సంబంధించి 17, ఇతర శాఖలకు సంబంధించి 105 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఎడమకాల్వ గండ్లు త్వరగా పూర్తి చేయండి

## పనుల ఆలస్యంపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం





సూర్యాపేట, ప్రజావినికిడి, సెప్టెంబర్ 25: నాగార్జున సాగర్ ఎడమ కాల్వ మరమ్మతు పనుల్లో జాప్యంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇంకా ఎన్నిరోజులు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. పనుల్లో జాప్యానికి కారణమైన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో తెలుపాలన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం వద్ద నాగర్జున సాగర్ ఎడమ కాలువకు గండిపడింది.గండి పూడ్చివేత పనులు గత వారం ప్రారంభమయ్యాయి ఆ పనులు ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా.. ఆ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.. గండిపూడ్చివేత పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే గండి పూడ్చివేత పనులు ఆలస్యం అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ

## ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాల స్వాధీనానికి యత్నం

### మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:హైదరాబాద్ తరువాత వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖా తెలిపారు. వరంగల్‌లో మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. విపక్ష కార్పొరేటర్లకు కూడా నిధులు అందరితో సమానంగా కౌన్సిల్లో మాట్లాడడానికి సమయం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నగరంలో ఆక్రమణలకు గురైనా ప్రభుత్వ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా తీర్మానం చేశారని మంత్రి కొండా సురేఖా తెలిపారు. వరంగల్ నగరంలో అన్ని చెరువులపై అభివృద్ధి దిశగా తీర్మాణం చేశామన్నారు. మరోవైపు..



నయీంనగర్ నాల బ్రిడ్జితో ముంపు ప్రాంతవాసుల కష్టాలు తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి చెప్పారు. అలాగే.. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి తీర్మానం చేసుకున్నామని తెలిపారు. కాళోజీ కళా క్షేత్రంపై గత ప్రభుత్వం చిన్న చూపు చూసింది.. ముఖ్యమంత్రి రేవంత్ చొరవతో ప్రత్యేక ఫండ్స్ తీసుకొచ్చామని మంత్రి కొండా సురేఖా తెలిపారు. అంతేకాకుండా.. వర్షా కాలంలో ప్రబలుతున్న రోగాలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేసాం.. విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమాలపై రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ముందు కెళ్తున్నామని అన్నారు. గత పాలకుల విమర్శలు తాము పట్టించుకోమని.. తమ పని తాము చేసుకుంటూ పోతున్నామని మంత్రి చెప్పారు. లక్షల కోట్లు మింగిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. తమకు అప్పుల కుప్పతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టిందని పేర్కొన్నారు. ఇదే కాకుండా.. ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను సకాలంలో ఇస్తున్నాం.. ఎక్కడా తగ్గకుండా ప్రతిచోట సంక్షేమ పథకాలను జనాలకు అందిస్తున్నాం.. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా ఉన్న సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ తమ ప్రభుత్వంలో క్లియర్ చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం.. దాచుకోవడమే తప్ప ఏమీ చేయలేదని మంత్రి విమర్శించారు.

భారతీయ జనతా పార్టీతో

మమేకమవ్వండి...

8800002024 కి మిస్డ్ కాల్ ఇవ్వండి...

**వికసిత్ భారత్ నిర్మాణంలో భాగమవ్వండి... జూటూరు కీర్తి రెడ్డి విజ్ఞప్తి...**

ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):
8800002024 మొబైల్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి,బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భాజపా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తద్వారా వికసిత భారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు. జూటూరు కీర్తి రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి మంచి స్పందన లభిస్తుందని, అదేవిధంగా సెంట్రల్ జిల్లా పరిధిలో కూడా సభ్యత్వ నమోదు చురుకుగా జరుగుతున్నదని వివరించారు. హైదరాబాదు సెంట్రల్ జిల్లాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను బట్టి ముందుగా అనుకున్న టార్గెట్ ను దాటి వెళ్ళనున్నదని,బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డి జోష్యం చెప్పారు.



# యూట్యూబర్ హర్ష సాయిపై నార్సింగి పోలీస్ స్టేషన్ లో యువతి ఫిర్యాదు..

**పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఓ యువతి ఆరోపణ..**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నార్సింగ్ పోలీసులు..**

ప్రజావినికిడి, (రాజేంద్రనగర): సెప్టెంబర్ 24, రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ నార్సింగి పీ.ఎస్.లో తమను అన్యాయం చేశాడని, పెళ్లి చేసుకోకుండా మోసం చేశాడంటూ ఇదివరకే కొందరు సెలబ్రిటీలపై ఫిర్యాదులు వచ్చాయని తాజాగా ఫేమస్ యూట్యూబర్ హర్ష సాయి చిక్కుల్లో పడ్డాడు.తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి,మోసం చేశాడని ఓ యువతి ఆరోపించింది. హర్షసాయి తనను మోసం చేశాడని నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తన లాయర్ తో వచ్చిన యువతి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది.కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.పెళ్లి పేరుతో హర్ష సాయి,అతడి కుటుంబం తనను మోసం చేశారని ఓ యువతి ఆరోపించింది.పెళ్లి చేసుకుంటానని నమ్మించి తమ వద్ద దాదాపు రూ.2 కోట్ల రూపాయలు తీసుకున్నారని యువతి నార్సింగి పోలీసుల వద్ద వాపోయింది.అయితే డబ్బు తీసుకున్నా,పెళ్లి మాటఎత్తడం లేదని తనకు ఏ క్లారిటీ ఇవ్వడం లేదని బాధితురాలు తెలిపింది.హర్ష సాయితో పాటు అతడి తండ్రి మీద కూడా చర్యలు తీసుకుని, తనను న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించింది.



కాగా,హర్ష సాయి ఓ ఫేమస్ యూట్యూబర్ పేదవారికి సాయం చేస్తూ అతడు చేసిన వీడియోలకు మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి.అతడి యూట్యూబ్ ఛానల్ కు 10.9 మిలయన్ల ఫాలోయర్లు, ఇన్స్టాగ్రామ్ లో అయితే ఏకంగా 14 మిలియన్ల మంది హర్ష సాయిని ఫాలో అవుతున్నారు.మెగా అనే సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చేందుకు హర్ష సాయి సిద్ధంగా ఉన్నాడని తెలిసిందే. ఈ మూవీకి సంబంధించి ఏడాది కిందట టీజర్ విడుదల చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# లక్నోలో 14వ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్...

## విద్య పర్యావరణ శాశ్వతత కోసం ప్రగతిశీల కాన్ఫరెన్స్ దృష్టి..

**పాల్గొన్న ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్, మాల్దీవుల మాజీ విద్యాశాఖ మంత్రి అబ్దుల్లా రషీద్ మహమ్మద్ ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ ఎన్ ఐ ఎస్ ఏ అధ్యక్షుడు కుల్భూషణ్ శర్మ,డాక్టర్ సునీతా గాంధీ విద్యా నాయకత్వ కాన్ఫరెన్స్ కన్వీనర్, భారతి గాంధీ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారులు, టిఆర్ఎస్ ఏంఏ రాష్ట్ర సలహాదారు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్,దిల్సుఖ్ నగర్,హైదరాబాదు ఛైర్మన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి..**













లక్నో,ప్రజావినికిడి, సెప్టెంబర్ 25,
లక్నోలో జరిగిన 14వ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ గ్లోబల్ విద్యావేత్తలు, రాజకీయనాయకులు, పర్యావరణ కార్యకర్తలు సమావేశమై,కొత్త తరాలకు ఎదురయ్యే విద్యా అలాగే పర్యావరణ భాధ్యతల గురించి చర్చలు జరిపారు.ఈ ప్రఖ్యాత సదస్సు పర్యావరణ శాశ్వతత అలాగే విద్యా మార్పులు మన సమాజం యొక్క కీలక బాధ్యతగా నిలవాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలోచనాపరులను సమిష్టిగా చర్చలు నిర్వహించడానికి ఒక వేదికగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, పర్యావరణ పరిరక్షణ అలాగే అభివృద్ధి మండలి జాతీయ సలహాదారులు, టిఆర్ఎస్ ఏంఏ రాష్ట్ర సలహాదారు అలాగే లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్,దిల్సుఖ్ నగర్,హైదరాబాదు ఛైర్మన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, ప్రసంగిస్తూ,నైపుణ్య ఆధారిత విద్య మరియు పర్యావరణ విద్యపై సమాజం యొక్క భాధ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ సదస్సు విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రస్తావించారు.

సదస్సుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్, మాల్దీవుల మాజీ విద్యాశాఖ మంత్రి అబ్దుల్లా రషీద్ మహమ్మద్ ఉత్తరప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్,ఎన్ఐఎస్ఏ అధ్యక్షుడు కుల్భూషణ్ శర్మ, డాక్టర్ సునీతా గాంధీ విద్యా నాయకత్వ కాన్ఫరెన్స్ కన్వీనర్ భారతి గాంధీ డైరెక్టర్ తదితరులు ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలతో కలిసి, విద్య అలాగే పర్యావరణ శాశ్వతత అవసరాన్ని,భవిష్యత్ తరాలకు మన గ్రహాన్ని రక్షించడానికి అవసరమైన సమిష్టి చర్యల గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నారు.ప్రధాన చర్చలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

భవిష్యత్ సవాళ్ళను తీర్చడానికి విద్యలో మార్పులు,

నైపుణ్య ఆధారిత విద్య యొక్క అవసరాన్ని ప్రధానంగా చర్చించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వాస్తవిక ప్రపంచ సవాళ్ళను పరిష్కరించగల నైపుణ్యాలు నేర్పించేందుకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు విద్య పిల్లలకు కేవలం పాఠశాల పరిధిలోనే కాకుండా, ప్రపంచస్థాయి నాయకులుగా ఎదిగేందుకు అవసరమైన సాధనాలను అందించాలని అన్నారు.పర్యావరణ విద్య అలాగే శాశ్వత పద్ధతులు ఉండాలన్నారు.మరో ముఖ్య అంశం ఏమిటంటే సమాజం యొక్క భాధ్యత అంటే పాఠశాలలు, తల్లిదండ్రులు, మరియు సమాజం మొత్తం కలిసి పర్యావరణ విలువలు పిల్లలకు నేర్పించడంలో కీలక పాత్ర పోషించాలని, తెలంగాణలో అమలవుతున్న సేంద్రియ వ్యవసాయం కిచెన్ గార్డెన్స్, మరియు పాఠశాలల్లో పర్యావరణహిత ఆచారాల ప్రోత్సహణ వంటి కార్యక్రమాలను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైలైట్ చేశారు. "పర్యావరణ పరిరక్షణ" పట్ల తమ బాధ్యత గురించి అవగాహన ఉన్న తరాలను పెంచుకోవాలని ఆయన చెప్పారు.

సంస్థాగత భాగస్వామ్యం విద్యావేత్తలు, తల్లిదండ్రులు,అలాగే రాజకీయనాయకులు కలిసి పని చేయడం ద్వారా సవాళ్ళను ఎదుర్కోవడం సాధ్యమని పేర్కొన్నారు.సమగ్ర విద్యా వ్యవస్థ ద్వారా పిల్లలకు సామాజిక మరియు పర్యావరణ అవగాహన కలిగించే అవకాశం ఉందని గుర్తించారు.భవిష్యత్తు కోసం పిలుపు..సదస్సు విద్యా సంస్కరణలు అలాగే పర్యావరణ శాశ్వత మెల్లగా ఒకే దారిలో నడవాలి అనే అభిప్రాయంతో ముగిసింది.తెలంగాణ గ్రీన్ అంబాసిడర్‌గా కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనాధికారులు, విద్యావేత్తలు,అలాగే తల్లిదండ్రులు కలిసి భవిష్యత్తులో పిల్లలకు పర్యావరణ భాధ్యతను కల్పించాలని, మరియు వారి సవాళ్లను పరిష్కరించడానికి వారికి శక్తినిచ్చే విద్యా మార్గాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

ఈ రౌండ్‌టేబుల్ సదస్సు విద్య మరియు పర్యావరణ పరిరక్షణ అనే కీలక అంశాలపై చర్చలు జరిపి,విద్యా వ్యవస్థలు భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండేలా శాశ్వత పద్ధతులు ప్రతి దినచర్యలో భాగం అయ్యేలా చేయాలని కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి కోరారు.

# సనాతన ధర్మంపై మాట్లాడితే సహించం



- ● లడ్డూ అపవిత్రంతో మనసులు గాయపడ్డాయి
- ● సెక్యులరిజం అంటే వన్‌వే కాదు..టూ వే
- ● పొన్నవోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి
- ● ప్రకాశ్ రాజ్ నీతులు చెప్పడం మానండి
- ● ధర్మారెడ్డి ఎక్కడ గయబ్ అయ్యారో తెలీదు
- ● విజయవాడ కనకదుర్మమ్మ పాదాల చెంత..

**పవన్ కళ్యాణ్ ఆవేదన**



**విజయవాడ ప్రజావినికిడి, సెప్టెంబర్ 25:**
సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘాటుగా హెచ్చరించారు.తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి.. లేకుంటే మౌనంగా ఉండాలంటూ వైసీపీ నాయకులకు చురకలంటించారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరన్నారు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుందని, ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలని చెప్పారు. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైందని చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్.. విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలో మెట్లను శుభ్రం చేశారు. ఆ తర్వాత మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మెట్ల పూజ చేశారు. అనంతరం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈ దేశంలోని సగటు హిందువుకు వేరే మతం, వ్యక్తి మీద ద్వేషం ఉండదు. సనాతన ధర్మం పాటించే వ్యక్తులు ఇతర మతాలను గౌరవిస్తారు. వైసీపీ పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని చెబితే అపహాస్యం చేసేవారు. హైందవ ధర్మాన్ని కాపాడతామని సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి బాధ్యత తీసుకు న్నారు. అపవిత్రం జరిగిందంటే బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలి. నాపై విమర్శలు కాదు.. అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు మీ బాధ్యతేంటి?. లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. సాటి హిందువులు.. తోటి హిందువులను దూషించడం మంచి పద్ధతి కాదు. బాధ్యత తీసుకున్న వాళ్లనే నేను నిందిస్తున్నా. ఇప్పటికీ వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నిత అంశాలపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. తిరుమల లడ్డూపై ఆయన ఢిల్లీలో మాట్లాడారు. ఇలాంటి పరిస్థితుల్లో మౌనం దాటి పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైసీపీ నాయకులకు చెబుతున్నా.. సనాతన ధర్మం జోలికి రావద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి. లేకపోతే సంబంధం లేదని చెప్పండి. అంతేగాని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నా. పొన్నవోలు కూడా హిందువే.. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం. అపవిత్రం జరిగినప్పుడు మాట్లాడితే తప్పా?. అని ప్రశ్నించారు. నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా చెబుతున్నా.. మీరంటే మాకు గౌరవం ఉంది. సున్నిత అంశాలపై విషయం తెలుసుకుని మాట్లాడాలి. సెక్యులరిజం అంటే సనాతన ధర్మానికి విఘాతం కలిగినా నోరు మూసుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఇస్లాం, క్రిష్టియన్ మతాల్లో ఇలాగే జరిగితే ఊరుకుంటారా..వారిని నోరుమూయించగలారా అన్నది ఆలోచించాలన్నారు. ప్రకాశ్‌రాజ్‌తో పాటు అందరికీ చెబుతున్నా.. విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి. లేకుంటే మౌనంగా ఉండండి. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైంది. విచారణకు రావాలంటే సుబ్బారెడ్డికి రికార్డులు ఇవ్వాలట. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మాకు రికార్డులు ఇచ్చారా?. ధర్మారెడ్డి ఎక్కడో కనిపించట్లేదు. తిరుమలను ఇష్టారాజ్యంగా మార్చేశారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరు. ఈ నేల అన్ని మతాలను గౌరవించేది.

# సుధీర్ బాబు 'జటాధర'.. మరో క్రేజీ పోస్టర్..

టాలీవుడ్ యంగ్ హీరో సుధీర్ బాబు.. ఇండస్ట్రీలో స్పెషల్ క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి వచ్చినా.. తనకంటూ మంచి గుర్తింపు దక్కించుకున్నారు. కమర్షియల్ సినిమాలు చేస్తూనే.. వైవిధ్య కాన్సెప్టులను ఎంచుకుంటూ వరుస చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు. సినిమా సినిమాకు కొత్తదనం చూపిస్తున్నారు. రీసెంట్ గా హరోం హర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సినిమాలో తన యాక్టింగ్ తో మెప్పించిన సుధీర్ బాబు.. యాక్షన్ సీక్వెన్సుల్లో అదరగొట్టి అలరించారు. ఇప్పుడు మా నాన్న సూపర్ హీరో మూవీతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు సుధీర్ బాబు. అభిలాష్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. దసరా కానుకగా అక్టోబర్ 11వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. అయితే సుధీర్ బాబు.. చేతిలో జటాధర మూవీ కూడా ఉన్న విషయం తెలిసిందే. ఫాంటసీ కథాంశంతో వెంకట్ కళ్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ప్రేరణ అరోరా, శివిన్ నారంగ్, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ జటాధర సినిమాకు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జటాధర ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్టర్ లో సుధీర్ బాబు చేతిలో త్రిశూలం పట్టుకుని కనిపించారు. తన సిక్స్ ప్యాక్ తో అలరించారు. సినిమాలో సుధీర్ బాబు పవర్ ఫుల్ గా కనిపించనున్నారని క్లారిటీ వచ్చేసింది. తాజాగా మేకర్స్ మరో అప్డేట్ ఇచ్చారు. సెకెండ్ లుక్ పోస్టర్ ను షేర్ చేశారు. ఇందులో సుధీర్ బాబు.. యమా స్పీడ్ లో బైక్ నడుపుతూ కనిపించారు. రెండు పోస్టర్ల మధ్య ఫుల్ వేరియేషన్ ఉండగా.. ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ఇప్పుడు జటాధర సెకెండ్ లుక్ పోస్టర్.. వైరల్ గా మారింది. మూవీపై అంచనాలు పెరుగుతున్నాయని సినీ ప్రియులు చెబుతున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. యూనిక్ కాన్సెప్ట్ తో సూపర్ నేచురల్ థ్రిల్లర్ గా మూవీ రానున్నట్లు సమాచారం. శివుడి అతీత శక్తులతో సుధీర్ బాబు రోల్ ఉంటుందని వినికిడి. బాలీవుడ్ హీరోయిన్.. ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుందని టాక్ వినిపిస్తోంది. తెలుగు, హిందీ భాషల్లో.. ఇండియన్ ఫిల్మ్ ఖ్యాతిని పెంచేలా జటాధర సినిమా తీస్తున్నారట. రాబోయే కొన్నేళ్ల పాటు మూవీ అందరికీ గుర్తుండిపోయేలా జటాధర ఉంటుందని మేకర్స్ ఇప్పటికే తెలిపారు. గ్రాండ్ గా రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మహా శివరాత్రి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. త్వరలో మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. మరి సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సుధీర్ బాబు.. పాన్ ఇండియా రేంజ్ లో రానున్న జటాధరతో ఎలాంటి విజయం సాధిస్తారో వేచి చూడాలి.




# ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకునే దేవర కథ


## ప్రమోషన్స్‌లో దర్శకుడు కొరటాల శివ



దేవర'రిలీజ్‌కు సిద్ధమవుతున్న వేళ మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. ఓ వైపు ఇంటర్‌నెట్ లో కొరటాల శివ ఆచార్య , అల్లు అర్జున్ ప్రాజెక్ట్ పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ విషయాలపై క్లారిటీ ఇచ్చారు. 'ఆచార్య' మూవీ ఫ్లాప్ తో 'దేవర' మూవీ ఎలా ఉండబోతుంది? తారక్‌ని ఎలా హ్యాండిల్ చేయగలడు అనే చర్చ విపరీతంగా జరిగింది. ఒక దశలో ఆచార్య ఫ్లాప్ బాధ్యత ఎవరిది అన్న సందేహాలు కూడా గుప్పుమన్నాయి. దీంతో కొరటాల ఈ చర్చకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశాడు. ఆచార్య సినిమా ఫ్లాప్ తనకు దేవర తీసేటప్పుడు ఒత్తిడి కలిగించలేదని, అలాగే అందరికంటే ముందు చిరంజీవి గారే నువ్వు బౌన్స్ బ్యాక్ అవుతావు శివ అనే మెసేజ్ చేశారని అన్నారు. అంతేకాకుండా దేవరకు ముందు అల్లు అర్జున్‌తో అనుకున్న ప్రాజెక్ట్ ఇది కాదని క్లారిటీ ఇచ్చారు. కాగా, మొన్నటి వరకు అల్లు అర్జున్‌తో షెల్వ్ అయిన ప్రాజెక్ట్ దేవరనే అనే ఊహాగానాలు నడిచిన విషయం తెలిసిందే. దేవర మూవీని రెండు పార్ట్ లుగా తీయడానికే కథే కారణమన్నారు. కేవలం స్టోరీ నేరేట్ చేయడానికి 4 గంటల సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. దేవర కథ కేవలం ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకుఇన తయారు చేసిందని కూడా వివరించారు.

# నెపో కిడ్స్‌ని రేసులో వెనక్కి నెట్టిన బోల్డ్ బ్యూటీ

బాలీవుడ్‌లో పాపులర్ కథానాయికలతో పోటీపడుతూ రేసులో నిలదొక్కుకోవాలంటే నేటితరం కథానాయికలు ఎలాంటి ప్రణాళికలతో ఉండాలి?.. దీనికి పక్కా సమాధానం జాన్వీకపూర్ ప్లానింగ్. సాటి నెపో కిడ్స్ అయిన సారా అలీఖాన్, అనన్య పాండే కంటే జాన్వీ తెలివిగా పావులు కదుపుతోంది. ఓవైపు బాలీవుడ్‌లో నటిస్తూనే, మరోవైపు సౌత్‌లో అగ్ర హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. నటన పరంగా, డ్యాన్సుల పరంగా జాన్వీ కపూర్ తనదైన ముద్ర వేస్తోంది. బహుశా శ్రీదేవి నటవారసురాలిగా ఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ కూడా అదనంగా సహకరిస్తోంది. అయితే నటవారసులు కానివాళ్లు ఇలాంటి చోట నిలదొక్కుకునేదెలా? అంటే... ఇప్పుడు అందరి కళ్లకు కనిపిస్తున్న బ్యూటీ త్రిప్తి దిమ్రీ. ఈ భామ ఔట్ సైడర్‌గా బాలీవుడ్‌లో ప్రవేశించినా కానీ వేగంగా ఎదిగేస్తోంది. ఇటీవల వరుసగా క్రేజీ సీక్వెల్ సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉంది. ఓవైపు బోల్డ్ పాత్రల్లో నటిస్తూ కావాల్సిన విజయాలను ఖాతాలో వేసుకున్న త్రిప్తి ఇటీవల యూత్‌ని ఆకర్షించే మరిన్ని చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. నేటితరంలో అత్యంత బిజీయెస్ట్ కథానాయికగా త్రిప్తి దూసుకెళుతోంది. అంతేకాదు ఇతర భామలతో పోలిస్తే పారితోషికాన్ని కూడా అమాంతం పెంచేసింది ఈ బ్యూటీ.ఇటీవల చాలామంది అగ్ర కథానాయికలు వరుసగా పెళ్లిళ్లతో సెటిలైపోవడం కూడా ఈతరం భామలకు కలిసొస్తోంది. ఇప్పుడు అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ త్రిప్తీ మరింతగా బిజీ అయిపోతోంది. జాన్వీ, సారా, అనన్య, కియరా లాంటి నేటితరం కాంపిటీటర్స్ తో పోలిస్తే తన ఎంపికలు చాలా డిఫరెంట్ అని కూడా నిరూపిస్తోంది. ఆ ముగ్గురు భామలతో పోలిస్తే త్రిప్తీ దిమ్రీ డిఫరెంట్ జానర్ లను టచ్ చేస్తోంది. రష్మిక మందన్న లాంటి సౌత్ బ్యూటీ పోటీబరిలో ఉన్నా కానీ, త్రిప్తీ దిమ్రీకి అది అడ్డంకి కాదు అనడంలో సందేహం లేదు.
ఇక ఇమేజ్ సమస్య లేకపోవడం కూడా తనకు పెద్ద ప్లస్ అవుతోంది. చాలామందితో పోలిస్తే సాంప్రదాయక పాత్రల్లో కాకుండా పూర్తిగా బోల్డ్ టచ్ ఉన్న పాత్రలను త్రిప్తి ఎంపిక చేసుకోవడం ప్లస్ గా మారుతోంది. బుల్బుల్ - ఖలా వంటి తొలి చిత్రాలలో మంచి నటన కనబరిచిన త్రిప్తి ఇంతలోనే యానిమల్ - బాడ్ న్యూజ్‌లో గ్లామరస్ పాత్రలతో రక్తి కట్టించింది. తదుపరి భూల్ భులయ్యా 3, ధడక్ 2 వంటి సీక్వెల్ చిత్రాలతో సత్తా చాటుతుందనడంలో సందేహం లేదు. త్వరలో %–%విక్కీ విద్యా కా వో వాలా%–% వీడియోలో కనిపించనుంది.



# పవన్ జీ.. నేనూ మూడు రోజులు దీక్ష చేస్తున్న



తిరుమల లడ్డూ వివాదంపై తమిళ యంగ్ హీరో కార్తీ చేసిన వ్యాఖ్యలపై ఆయన అన్న, హీరో సూర్య స్పందించారు. ఇటీవల ఒక ఆడియో రిలీజ్ ఫంక్షన్ లో కార్తీ చేసిన వ్యాఖ్యలపై తాను విచారం వ్యక్తం చేస్తున్నానని సూర్య 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.కార్తీ చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు కోరారు. కార్తీ చేసిన వ్యాఖ్యలకు పరిహారంగా తాను మూడు రోజుల పాటు దీక్ష చేయబోతున్నానని తెలిపారు. తన ట్వీట్ ను పవన్ కళ్యాణ్ కు ట్యాగ్ చేశారు. మంగళవారం ఉదయం ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో తిరుమల లడ్డూ వివాదంపై స్పందించారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ప్రకాశ్ రాజ్ సహా ఇతర నటులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సెక్యులరిజం ముసుగులో సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పవన్ కళ్యాణ్ ఈ వ్యాఖ్యలు చేసిన కొద్ది సేపటికే కార్తీ 'ఎక్స్' వేదికగా స్పందించి తన వ్యాఖ్యలకు క్షమాపణలు కోరారు. ఆయన అన్న, హీరో సూర్య తాను మూడు రోజుల దీక్ష చేయబోతున్నట్టు ప్రకటించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ప్రకాశ్ రాజ్ తప్పుబట్టారు. తన ట్వీట్ ను ఆయన సరిగా అర్థం చేసుకోలేదని, ఇండియాకు తిరిగి రాగానే తాను చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

# సందీప్ కిషన్.. కొత్త ట్యాగ్ ?

టాలీవుడ్ లో టాలెంటెడ్ యాక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు సందీప్ కిషన్. 'ప్రస్థానం' సినిమాతో నటుడిగా కెరియర్ స్టార్ట్ చేసిన సందీప్ కిషన్ 'రొటీన్ లవ్ స్టోరీ' మూవీతో సోలో హీరోగా మారాడు. అక్కడి నుంచి గ్యాప్ లేకుండా మూవీస్ చేస్తున్నాడు. అయితే సందీప్ కిషన్ కెరియర్ లో చెప్పుకోదగ్గ కమర్షియల్ సక్సెస్ అంటే 'వెంకటాద్రి ఎక్స్ ప్రెస్' మాత్రమే. కొన్ని సినిమాలు పర్వాలేదనే టాక్ వరకే ఆగిపోయాయి. అయితే నటుడిగా సందీప్ కిషన్ ప్రతి సినిమాలో తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ మాత్రం ఇస్తూనే ఉన్నాడు. డిఫరెంట్ కథలని ఎంచుకుంటూ మూవీస్ చేస్తున్నాడు. చివరిగా తెలుగులో 'ఊరు పేరు భైరవకోన' మూవీతో సందీప్ కిషన్ ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా ఎబౌవ్ ఏవరేజ్ గా నిలిచింది. ఈ ఏడాది తమిళ్ మూవీ 'రాయన్' లో ధనుష్ తమ్ముడిగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో నటించి మెప్పించాడు. ఇదిలా ఉంటే సందీప్ కిషన్ ప్రస్తుతం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో కమర్షియల్ ఎంటర్టైనర్ చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయ్యింది. 'మజాకా' అనే టైటిల్ ని ఈ సినిమాకి పెట్టారు. ఇక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సందీప్ కిషన్ కూడా ఇంగ్లీష్ లో న్యూమరాలజీ కలిసొచ్చే విధంగా తన పేరు మార్చుకున్నాడు. మరో వైపు పేరు ముందు పీపుల్స్ స్టార్ అని ట్యాగ్ లైన్ యాడ్ చేసుకున్నాడు. ఈ ట్యాగ్ గతంలో ఆర్ నారాయణమూర్తికి ఉండేది. అతను ఎక్కువగా ప్రజల సమస్యలు, పోరాటాల నేపథ్యంలో సినిమాలు చేశారు. ఈ కారణంగా ఆర్ నారాయణమూర్తికి పీపుల్స్ స్టార్ అనే బిరుదు వచ్చింది. ఆ బిరుదుకి ఆర్ నారాయణమూర్తి పూర్తిగా న్యాయం చేశాడు. చ అయితే ఎక్కువగా కమర్షియల్ జోనర్ లో సినిమాలు చేసే సందీప్ కిషన్ కి పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్ ఎంత వరకు యాప్ట్ అవుతుందనేది చెప్పలేం. పబ్లిక్ ని ఎంటర్టైన్ చేస్తాడనే కోణంలో సందీప్ కిషన్ కి పీపుల్స్ స్టార్ అనే బిరుదు ఏమైనా ఇచ్చారా అనేది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా సందీప్ కిషన్ పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్ పెట్టుకోవడంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. యంగ్ హీరోలు చాలామంది తమ పేరుకి ముందు ఏదో ఒక స్టార్ కలిసొచ్చే విధంగా ట్యాగ్ లైన్స్ పెట్టుకుంటున్నారు. అందుకే సందీప్ కిషన్ కూడా దీనిని ఫాలో అయినట్లు టాక్ వినిపిస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613